అనిట్స్ విద్యార్థుల ప్రతిభ...

విశాలాంధ్ర - తగరపువలస : నిన్న విడుదలైన ఎన్‌టీఆర్ యూనివర్సిటీ అఫ్ హెల్త్ సైన్సెస్ ఫిజియోథెరపీ రెండవ సంవత్సరం పరీక్షా ఫలితాల్లో అనిల్ నీరుకొండ కాలేజీ అఫ్ ఫీజియోథెరపీ కళాశాల విద్యార్థులు మొదటి రెండు ర్యాంకులు కైవసం చేసుకుని వారి ప్రతిభను చాటారు. ఎం. అనురాధ విశ్వవిద్యాలయం స్థాయిలో మొదటి ర్యాంకు సాధించగా ఝాన్సీ రాణి రెండవ స్థానం లో నిలిచింది. పదిహేను మంది విద్యార్థులు పరీక్షకు వెళ్లగా నలుగురికి డిస్టింక్షన్ లోను తొమ్మిది మంది ప్రథమ శ్రేణిలోనూ ఉత్తీర్ణులు అయ్యారు. ప్రతిభను చూపిన విద్యార్థులను ఎన్టీఆర్ ఐ కళాశాల డీన్ డా.పి.వి. సుధాకర్ అభినందించి పుస్తకాలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపీ కళాశాల ప్రిన్సిపాల్ డా.సునీల్ కుమార్, ఫిజియోలజీ విభాగాధిపతి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీ. పి. శివ ప్రసాద్ పాల్గొన్నారు.

స్థిత ప్రజ్ఞా ఫౌండేషన్ ఆధ్వర్యంలో డ్రాయింగ్ పోటీలు

విశాలాంధ్ర - విశాఖ : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చెవిటి, మూగ విద్యార్థులను ప్రోత్సహిం చేందుకు శాంతి ఆశ్రమంలోని ఓంకార్ లైన్స్ హెచ్ ఎస్ ఫర్ ద డెఫ్ అండ్ డమ్ స్కూల్ విద్యార్థులకు స్థిత ప్రజ్ఞా ఫౌండేషన్ ఆధ్వర్యంలో డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టీవీ లక్ష్మి మాట్లాడుతూ స్థిత ప్రజ్ఞ ఫౌండేషన్ చేస్తున్న కార్య క్రమాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని అభినందించారు. స్థిత ప్రజ్ఞ మేనేజింగ్ ట్రస్టీ వై వి వి సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచారని అభినందించినారు. విద్యాబోధన చేస్తున్న ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థిత ప్రజ్ఞ ఫౌండేషన్ మెంబర్స్ ప్రదీప, దుర్గబాబు, గణేష్, నవీన్, రామ్ కుమార్, విజయలక్ష్మి పాల్గొన్నారు. స్థితప్రజ్ఞ ఫౌండేషన్ వారు విద్యార్థినీ, విద్యార్థులకు వాటర్ బాటిల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు శ్రీదేవి, ఎస్వీ లక్ష్మి, ఎంవి.లక్ష్మి ,ఆర్ దివ్య, కే శిరీష పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వంశీకృష్ణను సత్కరించిన గుంటూరు దంపతులు

విశాలాంధ్ర - పెందుర్తి : విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, విశాఖ జిల్లా కాపునాడు మాజీ అధ్యక్షులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుంటూరు వెంకట నరసింహారావును మర్యాద పూర్వ కంగా కలిశారు. సీతమ్మధారలోని నర్సింహా మూర్తి నివాసానికి వెళ్లిన వంశీకృష్ణ శ్రీనివాస్ స్నేహపూర్వకంగా కలిసి వివిధ అంశాలపై చర్చించారు. అనంతరం గుంటూరు వెంకట నర్సింహా రావు, గుంటూరు భారతీ దంపతులు ఎమ్మెల్యే వంశీకృష్ణకు ఆత్మీయ సత్కారం చేశారు. ఈ సందర్భంగా వంశీ మీడియాతో మాట్లాడుతూ ఇది స్నేహపూర్వక కలయిక మాత్రమేనని స్పష్టం చేశారు. నర్సింహామూర్తితో తనకు ఎప్పటి నుంచో అనుబంధం ఉందని గుర్తు చేశారు. రాజకీయాలకు అతీతంగా గుంటూరు నర్సింహమూర్తి ఇంటికి వచ్చానని, రానున్న రోజుల్లో అందరం కలిసి జర్నీ చేస్తామన్నారు. జనసేన పార్టీని మరింత బలోపేతం చేయడం కోసం శంకర్ మఠం రోడ్డులో జనసేన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. జనసేన శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపు నిచ్చారు. వంశీతో పాటు జనసేన డాక్టర్ సెల్ విభాగం చైర్మన్ డాక్టర్ బొడ్డేపల్లి రఘు, కొయ్య ప్రసాదరెడ్డి, గుంటూరు చిన్ని, జనసైనికులు దుర్గ, సురేష్, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

ఔషధ గుణాలు మొక్కలు పెంపకం మేలు

గ్రీన్ క్లైమేట్ టీం ఎన్‌జిఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం

విశాలాంధ్ర - ఆనందపురం : విత్తనాలతో కూరగాయలు ఆకుకూరలు పెంచుదాం జీవవైవిధ్య పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత గా చేపట్టి ఔషధ గుణాలు కలిగిన మొక్కలు, పక్షులు గూళ్ళు పెట్టుకునే మొక్కలు, దేశీయ కూరగాయలు, ఆకుకూరలు మొక్కలు నాటాలని గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం అన్నారు. ఆనందపురం కస్తూరిబా గాంధీ బాలికల విద్యా సంస్థలో శనివారం ఉదయం పండ్ల జాతి మొక్కలు, కూరగాయల నారు నాటిన అనంతరం ఆయన మాట్లాడారు. భవిష్యత్తు తరాల కోసం సామాజిక వనాలు పెంచుదామన్నారు. జీవవైవిధ్య పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించి కృషి చెయ్యాలి అని కోరారు. ఆరోగ్యంగా ఉండాలంటే ప్రకృతి ఆధారిత వ్యవసాయం ఎంతో అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సంధ్యా ప్రసాదిని మాట్లాడుతూ తమ విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తారన్నారు. గ్రీన్ క్లైమేట్ టీం ఎన్‌జిఒ అందజేసిన కూరగాయల నారు, కూరగాయల, ఆకుకూరల విత్తనాలు, పండ్ల మొక్కలతో తమ విద్యా సంస్థను నందినవనంగా తీర్చి దిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు టి తారక, బి.స్వరాజ్య లక్ష్మి, షీలా, సరస్వతి, శ్రీలక్ష్మి, అనురాధ, కుమారి, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ కార్యకర్తలు జనపరెడ్డి రవితేజ, ఇల్లా కృష్ణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న మాలతాంభ విద్యానికేతన్ విద్యార్థులు

విశాలాంధ్ర - పీఎం పాలేం : కేరళ రాష్ట్రం వాయనాడ్‌లో తలె త్తిన విపత్తుతో ప్రాణాలు కోల్పోయి నిరాశ్రయు లైనటు వంటి వారి కుటుంబ సభ్యుల సహాయార్థం మధురవాడ, కార్ షెడ్ కూడలిలో గల మాలతాంబ విద్యానికేతన్ ఆధ్వర్యంలో శనివారం నాడు విరాళాల సేకరణ చేపట్టారు. కార్ షెడ్ నుండి పీఎం పాలెం చివరి బస్ స్టాప్ వరకు విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. సహాయ నిధి సేకరణకు విరాళాలు సేకరించారు.స్వచ్ఛందంగా దుకాణం దారులు,చిరు వ్యాపారులు,పాదచారులు, కార్మికులు,మహిళలు స్పందించి వారికి తోచినంత నగదును విద్యార్థినీ విద్యార్థులకు అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. సేకరించిన విరాళాలను, మరియు మాలతాంబ విద్యానికేతన్ సీఈవో ఎన్.ఐ.ఎఫ్.ఎస్.విద్యాసంస్థల అధినేత అందించిన విరాళమును డి.డి.ద్వారా కేరళ రాష్ట్ర సీఎం రిలీఫ్ ఫండ్ కు అందిస్తున్నట్లు పాఠశాల సిబ్బంది తెలియజేశారు.ర్యాలీలో విద్యార్థులకు విరాళాలు అందించిన వారికి మాలతాంబ విద్యానికేతన్ సిబ్బంది,విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమంలో మాలతాంబ విద్యానికేతన్ జనరల్ మేనేజర్ జి.పి.ఆర్.కృష్ణ, ప్రిన్సిపాల్ ఏ.ఆదిమూర్తి,వైస్-ప్రిన్సిపాల్ బి. శ్రీదేవి, అధ్యాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ అంబేద్కర్ విగ్రహం ధ్వంసంను ఖండిస్తూ

పద్మనాభం కూడలి వద్ద వైసీపీ నిరసన

విశాలాంధ్ర - పద్మనాభం : పద్మనాభం మండలం పద్మనాభం జంక్షన్ వద్ద శనివారం వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేయటాన్ని కూటమి ప్రభుత్వం చేస్తున్న ఈ విధ్వంసాన్ని ఆపాలని నిరసనలను వ్యక్తం చేశారు. దేశంలోనే రెండో అతిపెద్ద అంబేద్కర్ విగ్రహం అయినా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం విజయవాడలో అతి పెద్ద విగ్రహాన్ని ధ్వంసానికి పూనుకోవడాన్ని మండల వైసీపీ శ్రేణులు తీవ్రంగా ఖండించాయి .ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ కే రాంబాబు, వైసీపీ మండల అధ్యక్షుడు కోరాడ లక్ష్మణరావు,ఈర్ల ఈశ్వరరావు, అమజూరి అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించేందుకు బీజేపీ ప్రయత్నం

విశాలాంధ్ర - విశాఖ : గత పదేళ్ళలో కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం.. ప్రభుత్వ రంగ సంస్థను ప్రైవేటీకరించేందుకు అనేక రకాలుగా ప్రయత్నించినా కార్మికుల పోరాటాల వల్ల ముందుకు వెళ్లలేకపోయిందని ఏఐటీయూసీ విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.ఎస్.జె. అచ్యుతరావు అన్నారు. సెప్టెంబర్ 1, 2, 3 తేదీలలో విశాఖ స్టీల్ ప్లాంట్ లోని గురజాడ కళాక్షేత్రంలో ఏఐటియుసి జాతీయ సమితి సమ్మేళనం సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం.. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ కోసం తొలుత పెట్టుబడుల ఉపసంహరణ మంత్రిత్వశాఖను ఏర్పాటు చేసిందని, ఆ తరువాత నీతి ఆయోగ్ ని ఏర్పాటు చేసి ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణకు గట్టి ప్రయత్నాలు చేసిందని.. అయితే కార్మికుల నుంచి పోరాటాల రూపంలో తీవ్ర ప్రతిఘటన ఎదురు కావడంతో కేవలం ఒరిస్సాలోని నులాంచల్ స్టీల్ ప్లాంట్, ఎయిర్ ఇండియాలను మాత్రమే ప్రైవేటీకరణ చేయగలిగిందని చెప్పారు. రాష్ట్రంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థ విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు తీవ్రంగా ప్రయత్నించిందని, పోరాటాల ద్వారా ఇప్పటివరకు స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను కార్మికులు అడ్డుకోగలిగారని అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ పై ప్రత్యక్షంగా, పరోక్షంగా మూడు లక్షల మంది ఆధారపడి జీవిస్తున్నారని, అలాంటి స్టీల్ ప్లాంట్ ని విక్రయించడానికి పూనుకోవడం దుర్మార్గమని విమర్శించారు. విశాఖ జిల్లాలో 25 లక్షల మంది జనాభా ఉండగా అందులో 12 లక్షల మంది సంఘటిత అసంఘటిత రంగ కార్మికులేనని తెలిపారు. విశాఖ నగరానికి ఉన్న ఈ ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని ఏఐటియుసి జాతీయ సమితి సమ్మేళనాలను విశాఖలో నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. కనీస వేతన బోర్డును ఏర్పాటు చేయకుండా గత ముఖ్యమంత్రి జగన్ అసంఘటిత రంగ కార్మికులకు తీవ్ర అన్యాయం చేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం దీన్ని వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రక్షణ రంగానికి చెందిన నేవల్ డాక్ యార్డ్‌లో నియామకాలను నిలిపివేసి ప్రైవేటీకరణకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ఏఐటియుసి జాతీయ ఉపాధ్యక్షులు డి ఆదినారాయణ మాట్లాడుతూ కార్మిక, రైతాంగ పోరాటాల వల్లే కేంద్రంలో బిజెపికి పూర్తి మెజారిటీ రాలేదని అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కి నష్టాలు వస్తున్నాయన్నది అవాస్తవమని అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ అప్పులపై మారిటోరియం ప్రకటించాలని డిమాండ్ చేశారు. అలాగే స్టీల్ ప్లాంట్ కి సొంత గనులను కేటాయించాలని అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు కృషి చేయాలని కోరారు. దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలను, బ్యాంకింగ్ రంగాన్ని ప్రైవేటీకరణ నుంచి కాపాడుకోవాలని అన్నారు. ఏ ఐ టి యు సి విశాఖ జిల్లా గౌరవాధ్యక్షులు బి సిహెచ్ మసేన్ మాట్లాడుతూ విశాఖ పోర్టులో 31 బెర్త్ లను ప్రైవేటుపరం చేశారని అన్నారు. 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా మార్చి కార్మికులు నోరెత్తే అవకాశం లేకుండా చేస్తున్నారని విమర్శించారు. విలేకరుల సమావేశంలో ఏఐటీయూసీ విశాఖ జిల్లా అధ్యక్షులు మన్మధరావు కోశాధికారి కె. సత్యాంజనేయ, ఉపాధ్యక్షులు షేక్ రెహమాన్, కార్యదర్శి జెడి నాయుడు పాల్గొన్నారు.

మనోరమహిల్స్ ప్రాంతాన్ని పరిశీలించిన సీపీ శంఖబ్రత బాగ్చి

విశాలాంధ్ర - పీఎం పాలెం : మధురవాడ, వనోరమ హిల్స్ లో ఒక ఇంటిలో చోరీ జరిగినదని తెలుసుకున్న నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి, తక్షణం సదరు నేరం జరిగిన ప్రాంతానికి నగర క్రైమ్ విభాగ అధికారులతో వెళ్ళి, దొంగతనం జరిగిన విధానం క్షుణ్ణంగా పరిశీలించారు. మధురవాడ, వనోరమ హిల్స్ లో నివసిస్తున్న ఒక కుటుంబం, ఊరు వెళ్ళడం తో జరిగిన ఈ చోరీ నందు బంగారం, నగదు పోవడం గుర్తించారు. సంఘటన ప్రాంతాన్ని క్రైమ్ డీసీపీ, ఏడీసీపీ,ఏసీపీ లతో కలిసి వెళ్లి స్వయంగా పరిశీలించిన సిపి చోరీ జరిగిన తీరును, చుట్టుప్రక్కల ప్రాంతాలను నిశితంగా పరిశీలించారు, చోరీ చేసిన వ్యక్తులను గుర్తించి తక్షణం అరెస్టు చేయాలనీ ఆదేశించారు, క్రైం ఉన్నతాధికారులు నిర్ణీత వ్యవధిలో చోరీ నిందితులను పట్టుకుంటామని తెలిపారు. చోరీ జరిగిన చుట్టుప్రక్కల వారితో మాట్లాడి ఇకపై ప్రాంతాల్లో యెటువంటి దొంగతనాలు జరుగకుండా నిరోధించడానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు, అందులో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు, ఫుటేజ్ 30 రోజుల వరకూ భద్రముగా ఉండేలా చూడాలన్నారు. పరిసర ప్రాంతాలలో దట్టమైన పొదలు పూర్తిగా తొలగించి. ప్రాంతమంతా విజిబుల్ గా కనిపించేలా చేయడం, ఆయా ప్రాంతాలలో లైటింగ్ మరింత పెంచేలా, సెక్యూరిటీ 24/7 ఉండేలా, దూరప్రాంతాలకు వెళ్ళేటప్పుడు ఇంటి భద్రత కోసం పోలీసు శాఖ కల్పిస్తున్న భద్రతా ఏర్పాటూ అయిన లాకెడ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్ వినియోగం, నైట్ బీట్ లను ఆయా ప్రాంతాలలో పెంచడంతో భద్రతా ప్రమాణాలను తగు కార్యాచరణతో నిర్ణీత సమయంలో అమలులోనికి తీసుకురావాలని, (లాకెడ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్) వినియోగం పై మరిన్ని అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, అలాగే చోరీ చేసిన నిందితులను తక్షణం గుర్తించాలని అధికారులకు సిపి స్పష్టమైన ఆదేశాలను సంఘటన చోటు చేసుకున్న ప్రాంతములోనే ఇచ్చారు.

విభాగాల ప్రక్షాళనపై వీసీ ప్రత్యేక దృష్టి

విశాలాంధ్ర - విశాఖ సిటీ : ఆంధ్రవిశ్వవిద్యాలయంలో విభాగాలలో ప్రక్షాళన చేయడానికి ఏయూ ఇంచార్జి వీసీ ఆచార్య జి.శశి భూషణ రావు శ్రీకారం చుట్టారు. ప్రతీ విభాగాన్ని పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేసే దిశగా తొలి అడుగు వేసారు. దీనిలో భాగంగా వర్సిటీలో విభాగ సిబ్బందిపై వస్తున్న ఆరోపణలు, ఫిర్యాదులపై లోతైన విచారణ జరిపిస్తున్నారు. ఆరోపణలు, ఫిర్యాదులు వాస్తవమని తేలితే తక్షణం చర్యలకు ఆదేశాలు ఇస్తున్నారు. దీర్ఘ కాలంగా ఒకే విభాగంలో తిష్టవేసుకుని పనిచేస్తున్న సిబ్బందికి స్థాన చలనం కల్పించాలని ఆదేశించారు. సిబ్బందికి అంతర్గతంగా విభాగాలలో బదిలీలు జరపాలని నిశ్చయించారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న వారు సిఫార్సులు, ఒత్తిడిలు, పైరవీలు చేయించినా సున్నితంగా వాటిని తిరస్కరిస్తూ క్రమశిక్షణ చర్యలు తీసుకుంటున్నారు. విద్యార్థులకు సమర్ధ సేవలు, పారదర్శక పాలన అందించే దిశగా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నారు. శుక్రవారం ప్రిన్సిపాల్స్, డీన్‌లు, విభాగాధిపతులు, సిబ్బందితో వేర్వేరుగా వీసీ ఆచార్య శశిభూషణ రావు సమావేశం అయ్యారు. దీనిలో భాగంగా శుక్రవారం ఇంజనీరింగ్ కళాశాలలో పలు విభాగాలపై ప్రత్యేకంగా దృష్టిసారించి సిబ్బందితో సమావేశమయ్యారు. ప్రధానంగా సిఎస్ఈ, ఐటి విభాగాల బోధనేతర సిబ్బందిపై పలు ఫిర్యాదులు విద్యార్థులు, తల్లిదండ్రులను వచ్చాయి. వీటిని తనదైన శైలిలో విచారించి, వాస్తవాలను తెలుసకున్నారు. తక్షణం ఈ విభాగాలలో పనిచేస్తున్న బోధనేతర సిబ్బందికి స్థాన చలనం కల్పించాలని అధికారులకు ఆదేశించారు. కొంతమంది సిబ్బంది పరస్పరం ఫిర్యాదులు చేసుకోవడం, విభాగ ప్రతిష్ట దెబ్బతినడం, తద్వారా వర్సిటీ ప్రతిష్టకు భంగం వాటిల్లుతున్నట్లు వీసీ దృష్టికి వచ్చింది. వెంటనే ఇటువంటి వారిపై చర్యలకు ఉపక్రమించారు. కళాశాలల వారీగా నిర్ధారిత సమయం వరకు సిబ్బంది విధులలో ఉండాలని స్పష్టం చేశారు. ఆకస్మిక తనిఖీలు జరుపుతామని, విధుల్లో అలసత్వం వహించినా, నిర్లక్ష్యంగా విధులు నిర్వహించినా తక్షణం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రతీ విభాగం పరిశుభ్రంగా ఉండాలని, మొక్కలు నాటి సంరక్షించాలని గరవ్నర్ సూచించిన విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు స్పష్టం చేశారు. ప్రతీ విభాగంలో ఎలక్ట్రికల్, సివిల్ మరమ్మత్తులను తక్షణం చేపట్టాలని ఇంజనీరింగ్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎన్.కిషోర్ బాబు, డీన్‌లు, అధికారులు పాల్గొన్నారు.

ఏయూ వీసీతో ఇండియన్ బ్యాంక్ జోనల్ మేనేజర్ భేటీ

విశాలాంధ్ర - విశాఖ సిటీ : ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని ఇండియన్ బ్యాంక్ జోనల్ మేనేజర్ అవదేశ్ కుమార్ పుర్వే శుక్రవారం సందర్శించారు. ఏయూ వీసీ ఆచార్య జి.శశిభూషణరావును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వర్సిటీకి సంబంధించిన వివిధ అంశాలపై చర్చించారు.

వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం

విశాలాంధ్ర - భీమిలి : భీమిలి జెసి పార్క్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం పార్క్ లో మొక్కలు నాటే కార్య క్రమం నిర్వ హించారు. ఇందులో పళ్ల రకాలు, పూల మొక్కలు, దేవత మొక్కలు మొత్తం 52 నాటారు. వీటికి రోజు నీరు పోయడంతో పాటు చక్కగా పెరిగేందుకు చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో జెసి పార్క్ వాకర్స్ సభ్యులు. ఎన్.జనార్థన రావు, గాదు సన్యాసి నాయుడు, వివిస్ భాస్కర్ కుమార్. పీ.కృష్ణ వర్మ సిహెచ్ సిహెచ్. డి.శేషాద్రి, సిహెచ్. ఈశ్వర రావు, టి.అప్పారావు, అప్పలనాయుడు, తాతా రావు పాల్గొన్నారు.

వైభవంగా ఆర్జిత సేవలు

విశాలాంధ్ర - సింహాచలం : ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామివారి నిత్య కళ్యాణం, గరుడ సేవ, తదితర ఆర్జిత సేవలు నయనానందంగా జరిగాయి. వేదపండితుల వేద మంత్రాల, నాదస్వర మంగళ వాయిద్యాలతో వైభవోపేతముగా జరిగాయి. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవ మూర్తి గోవింద రాజ స్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింప జేశారు. పాల్గొన్న భక్తుల, గోత్ర నామాలతో సంకల్పం చెప్పి పాంచరాత్ర ఆగమశాస్త్ర విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళా శాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

వేంకటాద్రివాసునికి ఘనంగా తోమాలసేవ

విశాలాంధ్ర - పెందుర్తి : ఉత్తరాంధ్ర తిరుపతిగా భాషిల్లుతున్న పెందుర్తి శ్రీ వేంకటాద్రికి శనివారం భక్తులు భారీగా తరలి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయప్రదానార్చకులు మహర్తి రామానుజాచార్యులు అద్వర్యంలో అర్చకులు స్వామివారిని ఉదయమే మేల్కొలిపి, సుప్రభాత సేవ, తోమాల సేవ చేశారు. అనంతరం సహస్ర నామార్చన, అష్టోత్తరం, దూపసేవ, దీపోస్తవం నిర్వహించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేశామని ఆలయ ప్రధాన అర్చకులు మహార్తి రామనుజాచార్యులు తెలిపారు. కొండ దిగువ నుండి స్వామి సన్నిధి వరకు ఉచిత వాహన సదుపాయం కల్పించామని, భక్తులకు ఉచిత ప్రసాద వితరణ జరిపించామని తెలిపారు. కొంతమంది భక్తులు స్వామివారికి తులాభారం సమర్పించుకున్నట్లు తెలియచేసారు.

ఘనంగా కార్పొరేటర్ కన్నా జన్మదినవేడుకలు

విశాలాంధ్ర - పెందుర్తి : జీవిఎంసీ 93వ వార్డు కార్పోరేటర్ రావర్తి త్రివేణి ప్రసాద్ (కన్నా) జన్మదిన వేడుకలను టిడిపి నాయకులు, కార్యకర్తలు శనివారం ఘనంగా నిర్వహించారు. వార్డులోని వలు ప్రాంతాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కన్నా నివాసానికి చేరుకొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసారు. అలాగే పలు ఆలయాలలో కార్పోరేటర్ కన్నా పేరిట పూజాకార్యక్రమాలు జరిపించారు.

పెండింగి కేసులు తక్షణమే పరిష్కరించాలి : సీపీ

విశాలాంధ్ర - విశాఖ క్రైమ్ : పోలీస్ స్టేషన్ వద్దకు వచ్చిన ఫిర్యాదు దారులతో అధికారులు మరియు సిబ్బంది ప్రవర్తిస్తున్న తీరును, వారి సమస్యలను పరిష్కరిస్తున్న తీరును స్వయంగా పరిశీలించిన నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి, స్టీల్ ప్లాంట్ స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి స్టేషన్ మొత్తం నిశితంగా పరిశీలించారు ,స్టేషన్ ను ఆనుకొని ఉన్న ఖాళీ ప్రాంతాలను వ్యర్థాలతో నింపకుండా, ఆయా ఖాళీ ప్రాంతాలను శుభ్రము చేయించి, మొక్కలు నాటాలని ఆదేశించారు, స్టేషన్ లోపల మొత్తం పరిశీలించిన సిపి స్టేషన్ నందు సిబ్బంది పనితీరును స్వయంగా పరిశీలించారు, స్టేషన్‌తో పాటుగా మరుగుదొడ్లను ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, స్టేషన్ నందు ఎల్లవేళలా తగు సిబ్బంది అందుబాటులో ఉండాలనీ, పెండింగ్ కేసులు తక్షణం పరిష్కరించాలని తెలిపారు, అన్ని రిజిస్టర్లు ఎల్లవేళలా అప్డేట్ గా ఉండాలని ఆదేశించారు. సిబ్బందితో మాట్లాడుతూ వారికి సమస్యలు ఏమైనా ఉంటే తెలుపమని, సిబ్బంది తెలిపిన కొన్ని సమస్యలను తక్షణ పరిష్కారం కొరకు చర్యలు తీసుకున్నారు, అదే విధముగా సిబ్బందికి కుటుంబ పరముగా, ఉద్యోగం పరముగా, ఇతర ఏ సమస్యలు ఉన్నా తాము ఇచ్చిన 7995095799 నెంబరుకు తెలియపరచమని తెలిపారు, అనంతరం స్టేషనుకు ఫిర్యాదులకు వచ్చే ఫిర్యాదుదారులతో స్పందిస్తున్న తీరు తెలుసుకొని ,ఫిర్యాదుదారులకు మర్యాద ఇస్తూ వారి సమస్యలను కూర్చోబెట్టి వినాలని, వాటిని పారదర్శకముగా విచారణ చేసి త్వరితగతిన పరిష్కారించాలని తెలిపారు.

దళితులు ఉమ్మడి ప్రయోజనాల పరిరక్షణే ధ్యేయం : విదసం

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : ఎస్సి వర్గీకరణ పై సుప్రీం తీర్పు ఆర్టికల్ 341 కు విరుద్ధమని ,మళ్ళీ విస్తృత ధర్మాసనం సమీక్షించాలని విదసం రాష్ట్ర సమితి తీర్మానించింది. క్రీమీ లేయర్ మొత్తం రిజర్వేషన్ వ్యవస్థ కే ముప్పు...న్యాయ పోరాటం, రాజకీయ పోరాటంలో విదసం భాగస్వామ్యం కావాలని రాష్ట్ర సమితి కన్వీనర్ డాక్టర్ బూసి వెంకట రావు తెలిపారు.శనివారం విదసం (విస్తృత దళిత సంఘాల) ఐక్య వేదిక రాష్ట్ర సమితి సమావేశం విశాఖ లో కుర్మన్న ఆర్టీసి డిపో వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం ఆవరణలో వడ్ల మురి ఫ్రాన్సిస్ అధ్యక్షతన జరిగింది .ఆగష్టు ఒకటవ తేదీన ఎస్సి రిజర్వేషన్ల వర్గీకరణ పై సుప్రీం కోర్టు ఇచ్చినతీర్పుపై విదస%శీ% వైఖరి ఎటువైపు ఉండాలి సమితి సభ్యులు చర్చించి కోర్ కమిటీ కి దిశా నిర్దేశం చేయాలని కన్వీనర్ డాక్టర్ బూసి వెంకట రావు చర్చను ప్రారంభించారు. ఈ చర్చల్లో శ్రీకాకుళం, విజయ నగరం, విశాఖ, అనకా పల్లి, కాకినాడ, అంబెద్కర్ కోనసీమ, తూర్పు గోదావరి జిల్లాల ప్రతినిధులు 40 మంది సభ్యులు పాల్గొని తీర్పు లోని అంశాలను, దళిత రిజర్వేషన్ల లో క్రీమీ లేయర్, వర్గీకరణ, తద్వార ఎస్సీల ఉప కులాలకు, ఉమ్మడి ప్రయోజనాలకు వచ్చే లాభ నస్టాలుపై విశ్లేషణాత్మకంగా లోతైన చర్చ జరిగింది... ఈ కమిటీలో వర్గీకరణ అనుకూల, వ్యతిరేక, తటస్థ వైఖరులు వ్యక్తం అయ్యాయి. క్రీమీ లేయర్ ఒక్క ఎస్సీలకే ఎందుకు దేశంలో అందరికీ అన్నింటిలోను ఉండాలని అభిప్రాయపడ్డారు. కన్వీనర్ వెంకటరావు మాట్లాడుతూ వర్గీకరణ తీర్పు దేశంలో రాజకీయ ప్రకం పనలకు దారి తీస్తుం దన్నారు.. చమర్ లు యుపి, బీహార్ వంటి పెద్ద రాష్ట్రాలు, మాయావతి, చిరాగ్ పాశ్వాన్, ఆత్వాలే, రావన్ అజాద్ వంటి వారు సుప్రీం తీర్పును వ్యతిరేకించిన విశయం సభ దృష్టికీ తెచ్చారు ...అనంతరం సమితి సుప్రీం తీర్పు రాజ్యాంగ విరుద్ధం, న్యాయ వ్యవస్థ తో పాటు రాజకీయ, ఆర్థిక వ్యవస్థ లో కూడా క్రిమి లేయర్ పెట్టీ అనంతరం ఎస్సి లకు వర్తింపజేయాలని ఏకగ్రీవంగా తీర్మానించారు..ఈ సమావేశంలో రేవు తిరుపతి రావు, బొంత శ్యామ రవి ప్రకాష్, గుబ్బల శ్రీనివాసరావు, పాల పాలారావు , ఈతలపాక సుజాత, సోదా దాసి సుధాకర్, చంద్ర శేఖర్, ఎల్లజీ, బండి హేనా ఓంకార్, తదితరులు మాట్లాడారు.

అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర - మల్కాపురం : షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రకాష్ నగర్ అంబేద్కర్ విగ్రహం అధ్యక్ష కార్యదర్శులు విజయవాడలో జరిగిన విజయవాడలో జరిగిన అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని వారి మీద ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు సంపత్ కుమార్గుగుడాల బాబురావుగుడాల ఈశ్వరరావు ఈ సిద్ధార్థ హనుమంతరావు గుడాల రాంబాబు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమీషన్
విజయవాడ
యఫ్.ఏ. నెం. 158/2024

బిట్వీన్:
ది మేనేజర్, ఇండియా ఫస్ట్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ మరియు మరొకరు ...అప్పిలెంట్/ఆపోజిట్ పార్టీ
మరియు
గాడి రామ సూకరాజు ...రెస్పాండెంట్/కంప్లయినెంట్

టు:
గాడి రామ సూకరాజు, S/o. (లేటు) వెంకటరమణ, వయస్సు: 39 సం॥లు, H.No: 10-2-4/1, యరవారి వీధి, విశాఖపట్నం జిల్లా-531001.

నోటీసు

పై నెంబరు అప్పీలులో పై రెస్పాండెంటుకు నోటీసు నిమిత్తమై **తేది.27-08-2024**న వాయిదా అయివున్నది. సదరు వాయిదా రోజున మీరు స్వయంగాగానీ, వకీలు గారి ద్వారాగానీ పై కమీషన్ వారి ఎదుట **తేది. 27-08-2024 ఉ॥గం॥10.30 ని॥**లకు హాజరై ఆక్షేపణలు ఉన్నయెడల తెలియపరచుకొనగలరు. లేనిచో మీపై వ్యతిరేకంగా తీర్మానించబడును.

వాయిదా తేది: 27-08-2024
(శ్రీ కమీషన్ వారి ఉత్తర్వు ప్రకారం)
జాగర్లమూడి వెంకటేశ్వర ప్రసాద్ & అన్నాన శ్రీనివాసరావు,
అప్పీలెంట్ తరుపు అడ్వకేట్లు
విజయవాడ. సెల్: 94406 96216

యువత మత్తు వీడాలి... బంగారు భవిష్యత్తు వైపు అడుగులు వేయాలి

నషా విముక్త భారత్ అభియాన్ ర్యాలీలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

ఇది జాతీయ సమస్య.. అరికట్టడానికి అందరూ కలిసి రావాలి : సీపీ శంఖబ్రత్ భాగ్చీ

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : డ్రగ్స్, గంజాయి లాంటి మాదక ద్రవ్యాల వినియోగానికి, చెడు వ్యసనాలకు యువత దూరంగా ఉండాలని.. బంగారు భవిష్యత్తు వైపు అడుగులు వేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాల దుర్వినియోగం, దుష్ప్రభావాలపై అవగాహన కల్పించి ప్రజలను వాటికి దూరంగా ఉంచాలనే లక్ష్యంతో కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ చేపట్టిన నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం ఆర్.కె. బీచ్ రోడ్డులో అవగాహన ర్యాలీని పోలీస్ కమిషనర్ తో కలిసి జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. విద్యార్థులు, సామాజిక కార్యకర్తలు, వివిధ విభాగాల అధికారులతో కలిసి ర్యాలీలో భాగస్వామ్యం అయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉండాలని.. బంగారు భవిష్యత్తు కోసం శ్రమించాలని సూచించారు. డెమోగ్రాఫిక్ డివిడెండ్ అనే కాన్సెప్ట్ పై వ్యసనాల ప్రభావం తీవ్రంగా పడుతుందని పేర్కొన్నారు. గంజాయి మహమ్మారి చాలా సమస్యలకు మూలకరణంగా నిలుస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. మత్తు పదార్థాల దుష్ప్రభావాల భారి నుంచి బయట పడేందుకు అందరూ డి. అడిక్షన్ సెంటర్ సేవలను అందరూ ఉపయోగించుకోవాలని సూచించారు. గంజాయి సరఫరా, రవాణాపై ప్రత్యేక దృష్టి సారించి అరికట్టాలి అని పేర్కొన్నారు.పోలీస్ కమిషనర్ శంఖబ్రత్ భాగ్చీ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగం, రవాణా అనేది జాతీయ సమస్య.. దీన్ని అరికట్టేందుకు అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఫ్యాషన్ గా భావించి యువత మత్తులోకి దిగవద్దని.. తర్వాత బాధపడొద్దని హితవు పలికారు. ఈ మధ్యకాలంలో చాలా మంది ఈ ఉచ్చులోకి దిగిపోతున్నారాని వారు సమస్యలోకి చిక్కుకోవటంతో పాటు కుటుంబాన్ని కూడా నెట్టేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దయచేసి యువత వ్యసనాల భారిన పడొద్దని.. తల్లిదండ్రులకు వేదన మిగల్చొద్దని సూచించారు. రిహేబిలిటేషన్ సెంటర్ల సేవలను అందరూ ఉపయోగించు కోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ డి.డి. రామారావు, బీసీ సంక్షేమ శాఖ అధికారిణి శ్రీదేవి, విద్య, న్యాయ, రెవెన్యూ, పోలీస్ శాఖ అధికారులు, సిబ్బంది, వివిధ కళాశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల మనోభావాలు దెబ్బతీస్తున్న జీవిఎంసి అధికారులు

విశాలాంధ్ర - భీమిలి : తీరప్రాంతాన్నే నమ్ముకొని జీవనం సాగుస్తున్న మత్స్యకారుల యొక్క మనోభావాలను దెబ్బతీసే విధంగా కొంతమంది జీవిఎంసి అధికారులు ప్రయత్నం చేస్తున్నారని భీమిలి జోన్ ఎగువపేట గ్రామాభివృద్ధి సేవాసంఘం అధ్యక్షులు గంటా నూకరాజు అన్నారు. భీమిలి తీరంవెంబడి మత్సకారుల యొక్క పార్థివదేహాలను ఖననం చేస్తుంటామని, ఇది కొన్ని వందల సంవత్సరాలుగా వస్తున్న ఆనవాయితీ అని గంటా నూకరాజు అన్నారు. శ్రీకాకుళం జిల్లా ఇచ్చాపురం నుండి నెల్లూరు జిల్లా తడ మండలం వరకు తీరంవెంబడి సుమారుగా 600 కు పైగా మత్స్యకారుల గ్రామాలు ఉన్నాయని అన్నారు. ఎన్నో ఏళ్లుగా ప్రతీ మత్స్యకారుల గ్రామంలో కూడా ఎవరు మరణించినా తీరంలో ఉండే స్మశానవాటికలోనే చేస్తుంటామని అన్నారు. అలాంటిది ఇప్పుడు కొత్తగా భీమిలి జోనల్ అధికారులు మా గ్రామానికి చెందిన స్మశానవాటికపై అభ్యంతరం చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. స్మశానవాటిక దగ్గరలో శ్రీ హర్ష హెూటల్ ఉందని, వారు ఏ స్థలంలో వ్యాపారం చేస్తున్నారో అర్ధం చేసుకోకుండా వారికి కొమ్ముకాస్తూ, మా మత్స్యకారుల మనోభావాలు దెబ్బతినేవిధంగా భీమిలి జోనల్ అధికారులు ప్రవర్తించడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఒకప్పుడు ఈ హెూటల్ ను పృధ్విరాజ్ అనే వ్యక్తి కొన్నారని, అతని నుండి నాగార్జున, ఇతని నుండి శ్రీకాంత్ ఈ స్థలం కొన్నారని అన్నారు. ప్రస్తుతం శ్రీకాంత్ ఈ స్థలంలో శ్రీ హర్ష హెూటల్ ను నడుపుతున్నారని అన్నారు. శ్రీ హర్ష హెూటల్ వెనుక భాగంలో కొన్ని వందల సంవత్సరాలుగా మా గ్రామం స్మశానవాటికగా ఉపయోగించు కుంటుందని అన్నారు. శ్రీ హర్ష హెూటల్ చేసే ఆరాచకాలుపై గతంలో భీమిలి శాసనసభ్యులు కర్రి సీతారం, అవంతి శ్రీనివాసరావుకి చెప్పామని అన్నారు. వారు గతంలో ఉండే ఆర్డీఓ, తహసీల్దార్, పోలీస్ శాఖవారికి మరియు జీవిఎంసీ అధికారులకు ఆదేశాలు ఇచ్చి మాకు న్యాయం జరిగేవిధంగా చేశారని అన్నారు. కానీ నేడు జీవిఎంసీ అధికారులు స్మశానవాటికలో హెచ్చరిక బోర్డులు పెట్టడం మా మత్స్యకారుల మనోభావాలను దెబ్బతీయడమేనని అన్నారు. ఈ స్థలం శ్రీ హర్ష హెూటల్ వారిదా..? పోర్టు వారి ఆదీనంలో ఉందా..? బే ఆఫ్ బెంగాల్ అండర్లో ఉందా..? ఎవరి ఆదీనంలో ఈ స్థలం ఉంది.. ఎందుకు జీవిఎంసీ అధికారులు హెచ్చరిక బోర్డులు పెట్టారని ప్రశ్నించారు. ఎవరికి కొమ్ము కాసేవిధంగా మీ చర్యలు ఉన్నాయని అడిగారు. తీరప్రాంతం మత్స్యకారుల హక్కు అని అన్నారు. గిరిపుత్రులకు అడవులు ఎలా జీవనాధారమో మా హక్కు మాత్రం సముద్రమే అని అన్నారు. తీరంలో ఉండే మత్స్యకారుల గ్రామాలను తొలగించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. గతంలో ఈ విషయమై జిల్లా కలెక్టర్ తో సహా అందరి అధికారుల దృష్టికి మా గ్రామాభివృద్ధి సేవాసంఘం నుండి పిర్యాదు చేసామని అన్నారు. జీవిఎంసీ అధికారులు తక్షణం హెచ్చరిక బోర్డులు తొలగించాలని లేని పక్షంలో మా మత్స్య కారులందరం ఆందోళన చేయక తప్పదని గంటా నూకరాజు అన్నారు. దయచేసి స్థానిక శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు మాకు న్యాయం చేసేవిధంగా ఆలోచన చేయాలని కోరారు. త్వరలో మా గ్రామపెద్దలు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుని కలసి ఇక్కడ జరిగే పరిణామాలను తెలియజేస్తామని గంటా నూకరాజు చెప్పారు.

భార్య, స్నేహితుడు అక్రమ సంబంధంతో ఓ వ్యక్తి ఆత్మహత్య...

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : నమ్మిన స్నేహితుడే భార్యను ట్రాప్ చేయడంతో తట్టుకోలేక ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన విశాఖలో తీవ్ర విషాదం నింపింది. విశాఖలో నివాసం ఉంటున్న హరిప్రసాద్ తన భార్య, ప్రాణ స్నేహితుడు మోసం చేశారంటూ సెల్ఫీ వీడియోలో వివరించి ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. హరిప్రసాద్ మొదటి భార్యకు విడాకులు ఇచ్చి భువనేశ్వరి అనే మరో వివాహితను రెండో పెళ్ళి చేసుకున్నారు. కానీ ఆమె హరిప్రసాద్ స్నేహితుడు పెంకి రాజేష్ అనే వ్యక్తితో వివాహేతర సంబంధం పెట్టుకున్నారు. అది తట్టుకోలేక హరిప్రసాద్ ఆత్మహత్య చేసుకున్నారు. ఈ మేరకు తన స్నేహితుడు, భార్య చేసిన మోసాన్ని వీడియో ద్వారా వాంగ్మూలం ఇచ్చి ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఆ వీడియో ను మొదటి భార్యకు పంపడంతో ఆమె పోలీసుల కు ఫిర్యాదు చేశారు. మొదటి భార్యకు, తనకు పుట్టిన బిడ్డను కాపాడాలని, తనకు అన్యాయం చేసిన వారిని శిక్షించాలని హరిప్రసాద్ వీడియో ద్వారా పోలీసులను కోరారు. తన కుమార్తెను, ఆస్తులను తన సోదరికి అప్పగించాలని కోరారు. తన మాజీ భర్త హరి ప్రసాద్ ఆత్మహత్యకు ప్రాణస్నేహితుడు పెంకి రాజేషేతో రెండవ భార్య భువనేశ్వరి వివాహేతర సంబంధం పెట్టుకోవడమే కారణమని మొదటి భార్య వరలక్ష్మి ద్వారకా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. హరిప్రసాద్ ఆత్మహత్య చేసుకున్నట్టుగా చేసింది భువనేశ్వరి, పెంకి రాజేష్, హరిప్రసాద్ ఆత్మహత్య చేసుకోబోయే ముందు వీడియో ద్వారా తన మరణం వాంగ్మూలం పంపారు. హరిప్రసాద్ కు జరిగిన అన్యాయానికి కారణమైన దోషులను కఠినంగా శిక్షించాలి' అని ఆమె కోరారు.

పనోరమా హిల్స్‌లో భారీ చోరీ.. 30 తులాల బంగారం, రూ.10 లక్షల మాయం

విశాలాంధ్ర - పీఎం పాలేం : విశాఖలో దొంగలు చెలరేగి పోతున్నారు. తాళం వేసిన ఇళ్లకు కన్నం వేసి ఖాళీ చేస్తున్నారు. సీసీ కెమెరాలు ఉన్న లెక్కచేయకుండా అనేక చోట్ల నగరంలో విచ్చలవిడిగా దొంగతనాలు జరగడంతో ప్రజలు ఇల్లు వదిలి వెళ్లాలంటే భయాందోళన చెందుతున్నారు. దొంగలు పోలీసులకు సవాల్ విసురుతూ చోరీలకు తెగబడుతున్నారు. తాజాగా పిఎంపాలెం పోలీస్ స్టేషన్ పరిదిలో లా కళాశాల రోడ్ లోని పనోరమా హిల్స్ లో ఆర్కిడ్ 43-ఏ లో నివాసం ఉండే అపోలో ఆసుపత్రిలో పనిచేసే డాక్టర్ వెంకటేశ్వరావు అతని భార్య కేజీహెచ్లో పనిచేసే సంధ్యాదేవి గురువారం మధ్యాహ్నం బంధువులు చనిపోతే భీమవరం వెళ్లి తిరిగి శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు ఇంటికి వచ్చారు. ప్రధాన ద్వారానికి ఉన్న తాళాలు పగులగొట్టి ఉండడాన్ని గమనించారు. లోపలి వెళ్లి చూసే సరికి బెడ్ రూమ్ మొత్తం చెల్లాచెదురుగా ఉండడం గమనించారు. బీరువాలో ఉన్న సుమారు 30 తులాల బంగారం, రూ.10 లక్షల నగదు మాయం అయినట్టు గుర్తించారు. దీంతో వెంటనే పీఎం పాలేం క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసారు. ఘటన స్థలానికి నేర విభాగ పోలీసులతో పాటుగా క్లూస్ టీమ్ చేరుకొని ఆధారాలు సేకరించారు. ఫుల్ సెక్యూరిటీ కలిగిన పనోరమా హిల్స్ లో దొంగతనం జరగడం చూస్తుంటే అక్కడ భద్రత ఏ పాటిదో అర్థం అవుతుంది. లోపలికి ఎవరు వెళ్లాలన్న సంభందిత వ్యక్తుల నుండి అనుమతులు తప్పనిసరి, ఇంటి యజమానులు అంతలా భద్రత పెట్టిన పనోరమా హిల్స్ లో దొంగలు ఈ భారీ దోపిడీ చేయడంపై అనేకమందికి ఆందోళన కలిగిస్తుంది. క్రైమ్ పోలీసులు ప్రతిష్టాత్మకంగా తీసుకొని దొంగలను పట్టుకొనే పనిలో నిమగ్నమయ్యారు. విల్లా చుట్టు ఉన్న సిసి పుటేజిని పరిశీలించారు. సంఘటన ప్రాంతాన్ని ఎడిసిపి మహేష్, క్రైం ఎసిపి వేంకట్రావుతో పాటు స్థానిక పోలీసులు పరిశీలించారు.

స్థల వివాదంలో వాచ్ మెన్ పైదాడి.. స్టేషన్లో ఫిర్యాదు

విశాలాంధ్ర - ఆనందపురం : మండలం గంభీరం పంచాయితీ ఆర్టీవో కార్యాలయం ఎదురుగా గల స్థలములో ఉన్న వాచ్మెన్ పై అక్రమంగా దౌర్జన్యం చేసి భయభ్రాంతులకు గురిచేసి వ్యక్తులపై శనివారం స్థానిక పోలీసులకు బాధితులు ఫిర్యాదు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఆనందపురం గ్రామ పంచాయతీకి చెందిన కుంచం వాసు గంభీరం సర్వే నెంబరు 175/2 వారసత్వంగా వచ్చిన స్థలం ఉంది ఈ స్థలంలో ఎడ్ల అప్పలరాజు అనే వ్యక్తిని స్థలానికి కాపులదారుడుగా ఉంటున్నాడు ఈ క్రమంలో శనివారం గంభీరం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వానపల్లి ముత్యాలరావు తన అనుచరులతో జెసిబి తో%అ%స్థలంలోకి వచ్చి వాచ్మెన్ నానా దుర్భాషలాడి ఈ స్థలం తమ వారిదని ఇక్కడ నుండి వెళ్ళిపోమని బెదిరించి నట్లు బాధితులు పేర్కొన్నారు. తన తాత కుంచం ఆంజనేయులు వారసత్వంగా వస్తున్న 72 సెంట్లు భూమిలో బడా బాబులు కన్ను పడిందని ఈ స్థలాన్ని కాజేయడానికి తమ వాళ్లను భయభ్రాంతులకు గురి చేస్తూ ప్రయత్నాలు చేస్తున్నారని బాధితుడు కుంచం.వాసు ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. రాజకీయ పలుకుబడితో తమను బెదిరిస్తున్నారని ఇష్టానుసారంగా జెసిబి తో పనులు చేస్తున్నారని వారి వల్ల ప్రమాదం ఉన్నదన్నారు. తమను తమ వారిని భయభ్రాంతులకు గురిచేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

కీలక మలుపులు .....

ఎప్పటినుండో ఖాళీగా ఉండే స్థలంలోకి ఎవరూ రాకపోవడం అలాగే ఇప్పటివరకు ఈ స్థలం ఆన్లైన్లో రికార్డులో లేకపోవడం పలు అనుమానాలకు దారితీస్తుంది. జగనన్న రి సర్వే సమయంలో సంబంధిత హక్కుదారులు ఎవరూ కూడా సంబంధిత డాక్యుమెంట్లు రెవెన్యూ వారికి ఇవ్వలేద ని , అందువల్ల స్థలం ను జాయింట్ కలెక్టర్ అన్ క్లైమేడ్ స్థలంగా రికార్డులో పేర్కొన్నారు. అప్పట్లో స్థానిక నాయకులు గానీ ఎవరు ఈ స్థల విషయం మాట్లాడలేదని అయితే ఇప్పుడు స్థానిక నాయకులు రావడం అనేక అనుమానాలకు దారితీస్తుందని స్థానికుల వాపోతున్నారు.

యువకుడి ప్రాణాలు కాపాడిన గ్రామీణ వైద్యుడు జిబి రాజు

విశాలాంధ్ర - పద్మనాభం : ఆర్.ఎం.పి వైద్యుడు జిబి రాజు మరోసారి మానవత్వాన్ని చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే అమలాపురం రూరల్ మండలం నల్లమిల్లి గ్రామానికి చెందిన నల్లా సత్యనారాయణమూర్తి అనే జన సైనికుడు కుమారుడు నల్లా పూర్ణ రాజారాం మరియు కామనగరువు కి చెందిన రేలంగి సత్య రామ్ గౌడ్ భీమ్. వారు హాస్టల్ రూమ్ నుండి కాలేజీకి వెళ్లే సమయంలో ఆటో ఎక్కినారు, అదే సమయంలో మరొక ఆటో ఎదురుగా రావడం తో ఈ ఆటో కంట్రోల్ తప్పి బోల్తా పడినది . అప్పుడటుగా వెళుతున్న మన ఆర్ఎంపి వైద్యుడు జిబిరాజు చూసి తన ఆస్పత్రికి తీసుకెళ్లి వైద్యం చేసే నిమిత్తంలో అబ్బాయిని అక్కడినుండి విజయనగరం ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకుని వెళ్లి చికిత్స చేయించి రూమ్ కి తీసుకుని వచ్చి తన మానవత్వాన్ని చాటుకున్నాడు. జన సైనికుడు కుమారుడిని కాపాడిన జిబి రాజు నీ అమలాపురం పార్లమెంటరీ గౌరవ అధ్యక్షులు నల్లా శ్రీధర్ , అమలాపురం రూరల్ మండల అధ్యక్షుడు లింగోలు పండు, జనసేన నాయకులు జిల్లా వెంకటేశ్వరరావు, మద్దింశెట్టి ప్రసాద్ హృదయపూర్వకంగా అభినందించారు.

మొదటి క్రాస్ ఓవర్ యుటిలిటి వెహికిల్ ఎంజి విండ్సర్

విశాలాంధ్ర - విశాఖపట్నం : క్రాస్ ఓవర్ యుటిలిటి వెహికిల్ ఎంజి విండ్సర్ తమ విభాగంలోనే తొలిసారి ఏరో-లౌంజ్ సీట్స్ తో వినియోగదారులకు అందుబాటులోకి వచ్చినట్లు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. నైపుణ్యవంతంగా రూపొందించబడిన రిక్లైన్ కోణం దూర ప్రయాణాల్లో అయినా లేదా సిటీలో డ్రైవ్ కోసం అయినా ప్రయాణికులు స్టైల్‌గా విశ్రాంతి చెందడాన్ని నిర్ధారి స్తుందన్నారు. ఎంజి విండ్సర్ ఈ శ్రేష్టతను ప్రతిబింబిస్తోందన్నారు. విండ్సర్ కోటలో ఉంచిన అదే స్థాయి ఆధిక్యత విలాసాన్ని చూపించేలా కారులో ప్రతి అంశం ఖచ్చితంగారూపొందించబడిందని నిర్ధారిస్తుందన్నారు. వాటి విలక్షణత మరియు మరియు అనుసరణీయత వలన, సియువిలు రోజూ ప్రయాణించడానికి లేదా వారాంతాల్లో విహారాలకు కుటుంబాలు ప్రయాణించడాన్ని నిర్ధారిస్తాయన్నారు. వాటి అత్యధిక గ్రౌండ్ క్లియరెన్స్ స్పీడ్ బంప్స్, గుంతలు, సమానంగా లేని ఉపరితలాలుపై మెరుగ్గా ప్రయాణించడానికి అనుమతి ఇస్తుంది, సాఫీ మరింత సౌకర్యవంతమైన డ్రైవ్‌ను కేటాయిస్తుందనీ వివరించారు.

జివిఎంసి అదనపు కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన రమణమూర్తి

విశాలాంధ్ర - విశాఖపట్నం : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ గా డి.వి.రమణమూర్తి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.బాధ్యతలు స్వీకరించడానికి ముందుగా జివిఎంసి కమిషనర్ పి. సంపత్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశంలోనే పరిశుభ్ర నగరంగా ఇప్పటి వరకు జివిఎంసికి స్వచ్ఛ సర్వేక్షన్లో మంచి ర్యాంకులు లభిస్తున్నాయని, ఈ ఏడాది జరుగబోయే 2024 స్వచ్ఛ సర్వేక్షన్ లో కూడా విశాఖ నగరానికి ఉత్తమ స్థానం సాధనకు కృషి చేయాలని తెలిపారని, ప్రజారోగ్య విభాగంలో పారిశుద్ధ కార్మికులు, ఉద్యోగులు, సిబ్బంది పని తీరును మెరుగుపరచాలని, విశాఖ నగర స్వచ్ఛతకు కృషి చేయాలని, ప్రతి రోజు ప్రతి ఇంటి నుండి క్లాప్ వాహనాల ద్వారా నిర్ణీత సమయంలో చెత్త సేకరణ జరిగేలా చర్యలు చేపట్టాలని, అలాగే రెవిన్యూ వసూళ్లను పెంచే దిశగా సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని కమిషనర్ సూచించారని ఆయన తెలిపారు.

ఫ్యామిలీ స్కూటర్ రిజ్టా 100 యూనిట్లను విశాఖపట్నంలో డెలివరీ చేసిన ఏథర్ ఎనర్జీ

విశాలాంధ్ర - విశాఖపట్నం : భారతదేశంలోని ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన తయారీదారులలో ఒకటైన ఏథర్ ఎనర్జీ, విశాఖపట్నంలో నోవాటెల్‌లో నేడు నిర్వహించిన మాస్ డెలివరీ కార్యక్రమంలో 100 ఏథర్ రిజ్టా ఫ్యామిలీ స్కూటర్‌లను డెలివరీ చేసింది. విశాఖపట్నంలో కొత్తగా అందుబాటులోకి వచ్చిన రిజ్టాలో ఇదే అతిపెద్ద సింగిల్ డే డెలివరీ. ఈ సందర్భంగా ఏథర్ ఎనర్జీ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ రవ్‌నీత్ సింగ్ ఫోకెలా మాట్లాడుతూ, "నేడు విశాఖపట్నంలో 100 రిజ్టా స్కూటర్లను డెలివరీ చేసినందుకు సంతోషిస్తున్నాము. విశాఖపట్నంలో ఎలక్ట్రిక్ వాహనాలకు ఆదరణ వృద్ధితో పాటు ఎలక్ట్రిక్ స్కూటర్ల మార్కెట్ కూడా అభివృద్ధి చెందుతుంది. అలాగే, విశాఖపట్నం ఫ్యామిలీ ఫోకస్డ్ మార్కెట్ కావడంతో రిజ్టాకు మంచి స్పందన వస్తోందన్నారు.

మీ షో స్మార్ట్ షాపర్ రిపోర్ట్ మొదటి ఎడిషన్‌ను విడుదల

విశాలాంధ్ర/ విశాఖపట్నం : ఇ-కామర్స్ మార్కెట్‌ప్లేస్ అయిన మీషో తన స్మార్ట్ షాపర్ రిపోర్ట్ యొక్క మొదటి ఎడిషన్‌ను విడుదల చేసినట్లు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. హెచ్ 1 2024లో దేశంలోని డైనమిక్ ఆన్‌లైన్ షాపింగ్ ట్రెండ్‌ల యొక్క సమగ్ర విశ్లేషణను అందిస్తోందన్నారు. ఈ నివేదిక మారుతున్న అలవాట్లను అన్వేషిస్తుందనీ, మాస్ కస్టమర్ల అభిరుచులు, ప్రస్తుతం ఆన్‌లైన్‌లో షాపింగ్ చేసే జనాభాలో 80 శాతం మంది ఉన్నారన్నారు. మీషో కొత్త-ఇ-కామర్స్ వినియోగదారులను ఆన్‌లైన్‌లోకి తీసుకురావడంలో కీలకపాత్ర పోషిస్తోందన్నారు. వినియోగదారుల షాపింగ్ అలవాట్లను నిర్వచించే ట్రెండ్‌లపై వెలుగునిస్తుందన్నారు. ఈ , మీషో వినియోగదారుల ఎంపికల యొక్క ప్రస్తుత డైనమిక్‌లను హైలైట్ చేయడమే కాకుండా దేశవ్యాప్తంగా సామూహిక వినియోగ విధానాలకు నమ్మకమైన సూచికగా పనిచేయాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. 2024లో భారీ వినియోగదారులు ఎలా షాపింగ్ చేశారో క్యాప్చర్ చేసే కొన్ని కీలక హైలైట్‌లు ఇక్కడ ఉన్నాయనీ వివారించారు.

ఘనంగా యాళ్ల వరహాలబాబు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - పాయకరావుపేట : పాండురంగస్వామి దేవస్థానం మాజీ చైర్మన్, తెలుగుదేశం పార్టీ నాయకులు యాళ్ల వరహాలబాబు జన్మదిన వేడుకలు ఆయన నివాసం వద్ద పలు పార్టీల నాయకులు, అభిమానులు సమక్షంలో ఘనంగా జరుపుకున్నారు. పలువురు నాయకులు శాలువాలు, పుష్పగుచ్చాలతో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు తోట నగేష్, మజ్జూరి నారాయణరావు, చింతలపు ప్రదీప్, చిక్కాల శ్రీను, దేవవరపు వెంకట్రావు, జూరెడ్డి ప్రసాద్, రావాడ గోవిందరెడ్డి, పిన్నింటి సూరిబాబు తదితరులున్నారు.

వాలిన విద్యుత్ స్తంభం

భయాందోళనలో వాహనదారులు

విశాలాంధ్ర - ఆనందపురం : మండలంలో ఆనందపురం పంచాయితీ చందక వారి రైస్ మిల్లి సమీపంలో రహదారి ప్రక్కనే విద్యుత్ స్తంభం వాలి ఉండడంతో భయాందోళనలో కాలనీవాసులు వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాలనీ వాచ్మెన్ ఎం. బలరామునాయుడు ఇంటి సమీపంలో ఒదిగిన విద్యుత్ స్తంభంతో ఇంటిలో ఉండడానికి భయపడుతున్నారు. పగలంతా ఇంట్లో ఉంటూ రాత్రి సమయంలో వేరే ఇంట్లో నివాస ఉంటున్నామని చెబుతున్నారు. ఈ విషయమై విద్యుత్ అధికారులకు పలుసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని కాలనీవాసులు పేర్కొన్నారు. ఒరిగిన విద్యుత్ స్తంభంతో ఎప్పుడు ఎలాంటి ప్రమాదం జరుగుతుందోనని భయాందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి ప్రమాదాలు జరగక ముందే విద్యుత్ స్తంభం పనులు చేపట్టాలని కాలనీ వాసులు వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఘర్ ఘర్ తిరంగా అభియాన్‌కై పిలుపు

విశాలాంధ్ర - తగరపువలస : ఘర్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమంలో భాగంగా జిల్లా బిజెపి అధ్యక్షులు రవీంద్ర మేడపాటి సూచనల మేరకు తగరపువలస 2 వ వార్డు అధ్యక్షులు శీరపు రామలక్ష్మి ఆధ్వర్యంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ శ్రీ ఉప్పాడ అప్పారావు ముఖ్య అతిధిగా పాల్గొవటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ భారత ప్రధాని గౌరవ శ్రీ నరేంద్ర మోదీ ఆగష్టు 15 వ తేదీన ప్రతీ ఇంటిపై లిమన జాతీయ పతాకంలి ఎగురవేయాలని పిలుపునిచ్చారని కావున భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ వారి వారి ఇళ్లపై మూడు రంగుల జెండా ఐనటువంటి జాతీయపతాకం ఎగురవేయాల్సిందిగా కోరారు. కార్యక్రమం లో కురుమెళ్ల వేంకటేశ్వర రావు, రాజన్న, గరిక్క మంగవేణి, చిల్ల త్రినాధ్ రెడ్డి, శీరపు వెంకటరెడ్డి, ధరణి తదితరులు పాల్గొన్నారు.